## మల్లురవిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన మల్లు రవిని సోమవారం పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరిం చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిని కలిసి అభినందనలు తెలిపిన వారిలో మున్సి పల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డితో పాటు మెట్టు గణేశ్ యాదవ్, ఎర్ర రాజు, పోలగోని సహదేవ్ గౌడ్, యూసుఫ్, ఆంజనేయులు తదితరులున్నారు.



రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవిని కలిసి శాలువా కప్పి సత్కరించిన పోచారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

### జడ్పీ సిఇఓ దేవసహాయం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం జరుగుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో పాల్గొనాలని మేడ్చల్ జిల్లా పరిషత్ సిఇఓ దేవసహాయం కోరారు. మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఉదయం 10.30గంటలకు ప్రారంభం కానుందని అన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంకు జిల్లాలోని జడ్పీటిసిలు, ఎంపిపిలు,కోఆప్షన్ సభ్యులు పాల్గొనటం జరుగుతుందని, అన్ని శాఖల సంబంధిత జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని సిఇఓ దేవసహాయం సూచించారు



గ్యాస్ గోదాంను తనిఖీ చేసి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## గ్యాస్ గోదాను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్,జనవరి 22, ప్రభాతవార్త:** వంట గ్యాస్ కొరతను ఉద్దేశించి వార్త దిన పత్రికలో 'గ్యాస్..గోస' అనే కథనం సోమవారం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వర్లు పట్టణంలోని హెచ్‌పి గ్యాస్ గోదాంను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లాడుతూ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీజీఎంతో మాట్లాడటం జరిగిందని, అనివార్య కరణాల వల్ల ఏర్పడిన సమస్యను పరిష్కరించినట్లు అయన తెలిపారు. ఆయిల్ కంపెనీ నుంచి 1240 హెచ్‌పి గ్యాస్ సిలిండర్లు తెప్పించి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం మరో 1000 సిలిండర్లు రానున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు యధావిధిగా సిలిండర్లు బుకింగ్ ప్రకారంగా వినియోగదారుల ఇంటి వద్దకే అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆం దోళన చెందకూడదని, ఇట్టి విషయాన్ని గమనించి గ్యాస్ గోదాం వద్దకు రావద్దని ఆయన ప్రజల ు కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**వార్త ప్రభావం**

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 22 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడులకు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింభించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేధిక రూపొందించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. స్టేజీని ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి అధికారిని, స్టేజీని పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టర్‌ను,పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదిబట్ల మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాచకొండ పోలీస్ అధికారికి సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కొ అధికారులను ఆదేశించారు. విద్యార్థులచేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావును ఆదేశించారు. కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలు ఈ నెల 24వ తేదీ సాయంత్రంలోపు వారి పేర్లను సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏవో ప్రమీల రాణి, వివిధ శాఖ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించాలి

### మండల విద్యాధికారి వెంకటయ్య

**పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త:** స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి (ఎస్‌ఎంసి) ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించాలని మండల విద్యా దికారి వెంకటయ్య అన్నారు. ఎస్‌ఎంసి ఎన్నికలను పురస్కరించుకొని సోమవారం పెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాదికారి వెంకటయ్య మాట్లాడుతూ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి పనితీరును పటిష్టం చేయడం కోసం, ఎస్‌ఎంసి సభ్యులకు ఈ రంగా లపై అధికారం ఉంటుందని అన్నారు. ప్రతి పాఠశాలలో పాఠశాల నిర్వహణ కమిటిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఎస్‌ఎంఎసి విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఈనెల 29న ఆయా పాఠశాలలో స్కూల్ మేనేజ్ కమిటి ఎన్నికలను నిర్వహించాలని హెచ్‌ఎంలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

## పరిష్కరించాలని మేడ్చల్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు అధికారులకు సూచన



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తదితరులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియలతో కలిసి కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 77ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టరేట్‌కు వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదులు, ధరఖాస్తులు ఇవ్వటం జరుగుతుందని, వీటికి ప్రాధాన్యత ఇచ్చి శాఖల వారీగ పరిశీలించి పరిష్కరించటానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయి నుంచి అందే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కడ పెండింగ్‌లో ఉన్నాయో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు, ఫిర్యాదుల పట్ల అశ్రద్ద, నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి కి 45 ఫిర్యాదులు

**వికారాబాద్,జనవరి 22, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం కొసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 45 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.

సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి పలు సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారం కొసం వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యల గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. ఉదయం 9 గంటలకు స్థానిక ఎన్నెపల్లి చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇట్టి ర్యాలీలో అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ప్రతిజ్ఞ, సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు వయోవృద్ధులు, ఐదుగురు కొత్తగా ఓటర్ ఐడి పొందిన యువకులను సన్మానించాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించు కార్యక్రమంలో ఆకర్షనీయమైన శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 22 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం(40)ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఇంటర్ పరీక్షల ఏర్పాట్ల కోసం అధికారులతో సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న సంబంధిత అధికారులు

## ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు

### వచ్చే 1వ తేదీ నుంచి 15వరకు ప్రాక్టికల్ పరీక్షలు

### పరీక్షల నిర్వాహణకు ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగనున్నట్లు, వచ్చె నెల 1వ తేదీ నుంచి 15వరకు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగనున్నందున ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఆయన ఛాంబర్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1,31,460మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగ నిర్వహణకు పరీక్షా కేంద్రాలకు సంబంధించి వసతుల,సౌకర్యాలు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలన్నారు. ఇంటర్ పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాల్‌మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరుగనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి జరిగే ప్రాక్టికల్స్ రెండు సెషన్స్‌లో మూడు స్పెల్స్‌లో జరుగుతాయన్నారు. జనరల్, ప్రాక్టికల్స్ ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 64,788మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,172మంది, మొత్తం 65,965 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. అదే విధంగ ద్వితీయ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 64,183మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,312మంది విద్యార్థులు మొత్తం 65,495మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. మొత్తం ఇంటర్ పరీక్షల్లో జనరల్ విభాగంలో 1,28,971మంది, ఒకేషనల్‌లో 2,489మంది విద్యార్థులు, మొత్తం 1,31,460మంది విద్యార్థులు పరీక్షలు రాయటం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగ 140పరీక్షా కేంద్రాలు ఉన్నాయని, అందులో 4ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మరో 136ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు పరీక్షల నిర్వాహణకు కేంద్రాలుగ ఎంపిక చేయటం జరిగిందన్నారు. పరీక్షల నిర్వాహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్ అధికారి ఎం.కిషన్, డిఇఓ విజయకుమారి, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జైశ్రీరాం

## అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జిల్లా వ్యాప్తంగా భక్తులతో ఆలయాల కిటకిట



శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 22, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఆలయాలు అన్ని కూడ అంతా రామమయంగా మారాయి. శ్రీసీతారాముల భక్తి పాటలతో ఆలయాలు అన్ని కూడ భక్తులతో భక్తి పారవశ్యంలో కనిపించాయి. అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగ మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాలు, మున్సిపాల్టీలోనూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. పలు రామాలయాల్లో, హనుమాన్, శివాలయాల్లో, శ్రీవేంకటేశ్వర ఆలయాలోనూ శ్రీసీతారాములు వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్ని ఆలయాల్లో శ్రీసీతారాముల కల్యాణోత్సవాలను కూడ నిర్వహించారు. ఆలయాలు అన్ని కూడ భక్తులతో కిటకిటలాడుతూ భక్తి పారవశ్యంలో ఉండి భక్తి పాటలతోనూ మారుమోగాయి. పలు ఆలయాల్లో అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగ భక్తులు పలు ఆలయాల్లో వీక్షించటానికి స్క్రీన్‌లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాలను చూడటం జరిగింది. గ్రామాల్లో శ్రీసీతారాముల ఊరేగింపు, శోభాయాత్ర కార్యక్రమాలను భజనలు, భక్తి పాటలతో నిర్వహించటం జరిగింది. శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగ గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోనూ ప్రజలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీలు కూడ నిర్వహించటం జరిగింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. తూంకుంట, శామీర్‌పేట, మందాయిపల్లి, పలు గ్రామాల్లోనూ శ్రీసీతారాముల కల్యాణోత్సవాలను రామసేవకులుగ నిర్వహించారు. అలియాబాద్, దేవరయాంజాల్, మూడుచింతలపల్లి, శామీర్‌పేట, తుర్కపల్లి, ఉద్దెమర్రి, జగ్గంగూడ, సంపన్‌బోల్, లక్ష్మాపూర్, పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. జిల్లాలోని వివిధ మండలాల్లో, మున్సిపాల్టీలోనూ ఆలయాలు భక్తులు శ్రీరాముని పండుగగా జరుపుకున్నారు. ఇళ్లల్లోనూ భక్తులు శ్రీరాముని అక్షింతలు పూజలు చేసి దీపాలు వెలిగించి శ్రీస్వామి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. జిల్లా అంతా రామమయంగా మారి జై శ్రీరామ్ నినాధాలతో ర్యాలీలతో పాటు ఆలయాలు, గ్రామాలు మారుమోగాయి. గ్రామాల్లో, మండలాల్లో, మున్సిపాల్టీల్లోనూ జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రీరాముని సేవకులు, యువతీ,యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనటం జరిగింది.



అలియాబాద్‌లోని రామాలయంలో జరిగిన శ్రీసీతారాముల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,సర్పంచు జి.కుమార్‌యాదవ్, పలువురు నాయకులు

### జై శ్రీరామ్ నామ స్మరణతో మారుమ్రోగిన వికారాబాద్

**వికారాబాద్,జనవరి 22, ప్రభాతవార్త:** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట ను పురస్కరించుకుని వికారాబాద్ పట్టణంలో సోమవారం జై శ్రీరామ్ నామ స్మరణతో పట్టణ వీధులు మారుమ్రోగాయి. ఎటు చూసిన భక్తిభావం తలపించేలా కాషాయ జెండాలు, తోరణాలతో అగుపించాయి. వాడ వాడలా భక్తులకోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రామ మందిరంలో, మున్సిపల్ పరిధిలోని హనుమాన్ దేవాలయాల్లో సైతం శ్రీరాముని ప్రత్యేక పూజలు చేసి రామనామ సంకీర్తనలు చేశారు. భక్తులతో పట్టణంలోని ఆలయాలు కిటకిటలాడాయి. జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల పాల్గొని శ్రీ రామునికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ పార్టీల నాయకులు, శ్రీరాముని సేవకులు, భక్తులు పాల్గొనటం జరిగింది.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

## ఆడపిల్లలపై వివక్ష జాఢ్యాన్ని రూపుమాపాలంటే కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 22 ప్రభాతవార్త :** ఆడపిల్లలపై వివక్ష జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. ఈ నెల 24 జనవరి జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మజ రమణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆడపిల్లలను రక్షించడం వలన సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఆడ, మగ అనే తేడాలు పిలుపులో ఉండాలి తప్ప చూపించే ప్రేమలో ఉండకూడదని, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారని అన్నారు. ఈ జాఢ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని తెలిపారు. అమ్మయిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని బాగా చదువుకొని ఉన్న స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థి విద్యార్థినీలకు చట్టాలపై అవగాహన, ప్రతి అంశంపై చర్చించే విధంగా శిక్షణ ఇవ్వాలని డీఈవోలకు సూచించారు. సమాజంలో అమ్మయిలు స్నేహితులకు, తమ తోటి వారు సమస్యలతో ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కొనేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు. తల్లిదండ్రులు, టీచర్లు స్నేహభావంతో ఉన్నప్పుడు సమాజంలో అమ్మయిలు ఎదుర్కొంటున్న సమస్యలను వారితో ధైర్యంగా చెప్పగలుగుతారని తెలిపారు. ఎన్జీవోలు గ్రౌండ్ స్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని,అమ్మయిలను గర్భస్థ శిశువు నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మజరమణ, సివిల్ సప్లయ్ డిఎం విజయలక్ష్మి, సూపర్‌వైజర్స్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్లు, వివిధ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, వివిద ఎన్జీవోల అధికారులు,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై బీజేపీ నాయకులు దాడులు చేయడం సిగ్గుచేటు

### ఇబ్రహింపట్నం శాసన సభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్,జనవరి 22 ప్రభాతవార్త:** అస్సాంలో ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన న్యాయయాత్రలో రాహుల్‌గాంధీ ర్యాలీపై కొంతమంది సంఘ విద్రోహశక్తులైన బీజేపీ,ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక్షంగా దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,ఇబ్రహింపట్నం శాసన సభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డి తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫిలుపు మేరకు రాష్ట్ర రాజధానిలో సోమవారం రాత్రి జరిగిన కొవ్వత్తుల ర్యాలీలో మల్‌రెడ్డి రంగారెడ్డి తన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో ర్యాలీలో పాల్గొని రాహుల్‌గాంధీకి సంఘీభావం ప్రకటించారు. రాహుల్‌గాంధీ దేశంలో నెలకొన్న సమస్యల కోసం సుదీర్ఘంగా ప్రజల మధ్యన ఉంటూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అప్రజాస్వామిక చర్యలకు నిరసనగా గతంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జోడో యాత్ర నిర్వహించారని, రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలో భారీగా ప్రజాధరణను చూసిన బీజేపీ శ్రేణులు అస్సాంలో రెండో విడుతగా రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ యాత్రను అడ్డుకోవడానికి ఇలాంటి భౌతిక దాడులు నిర్వహించడం సిగ్గుచేటని,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి అన్ని కులాల సామాన్య ప్రజలు బుద్దిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీజేపీ నాయకులు సహనం కోల్పోయి ఇలాంటి దాడులకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, నియోజకవర్గంలోని పలువురు సీనియర్ నాయకులతో కలిసి నగరంలో నిర్వహించిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డితో పాటు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## నగేష్ ముదిరాజ్‌ను సన్మానించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**శంషాబాద్ జనవరి22,ప్రభాతవార్త :** 1992లో జరిగిన అయోధ్య కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న రోడ్డ నాగేష్ యాదవ్‌ను రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి కార్పొరేటర్ తొకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ఘనంగా సన్మానించారు. రాజేంద్రనగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నాగేష్‌ను సన్మానించారు.1992 సంవత్స రంలో అయోధ్యలో జరిగిన కరసేవ కార్యక్రమంలో నగేష్ పాల్గొ న్నారు. అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామాలయంలో బాల రాముడికి ప్రాణ ప్రతిష్ట జరిగిన సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ...కరసేవలో పాల్గొని రామాలయ నిర్మాణంలో పాలుపం చుకున్న వీరి జీవితం ధన్యమైందని అన్నారు.500 సంవత్సరాల నుంచి జరిగిన పోరాటంలో అంతిమ విజయం చేకూరిందని రామా లయ నిర్మాణంలో కర్తకర్మ క్రియ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ప్రపంచం ఎన్నటికి మరువదని అన్నారు.ఈ కార్యక్రమంలో కవ్వగూడ మాజీ ఉప సర్పంచ్ కృష్ణ,కొత్త కిష్టయ్య,శ్యాంసుందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఊరువాడంతా రామామయం

### -ఆలయాలు,బస్తీలలో పండుగ వాతావరణం



ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ జనవరి22,ప్రభాతవార్త :** అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజేంద్రనగర్,శంషాబాద్ మండలం మున్సిపాలిటీ ప్రాంతాలలో పండగ వాతావరణం నెలకొన్నది.శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి శ్రీ రామచంద్ర స్వామి దేవాలయం వద్ద రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,సతీష్,స్వామివారి ప్రాణ ప్రతిష్ట వైభవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి స్క్రీన్‌లపై తిలకించారు.బిజెపి జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి నాన్నవాళ్ల కుమార్ యాదవ్,నర్కుడ సర్పంచ్ సునిగంటి సిద్దు లు,ఆ పార్టీ నాయకులు బురుకుంట సంజీవ,గోపాల్ ,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,కాంటెస్టెడ్ జడ్పిటిసి విజయలక్ష్మి,తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశ ప్రజల ఆకంక్ష నెరవేరిన రోజు

### తోకల శ్రీనివాస్ రెడ్డి



పూజలు కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**శంషాబాద్ జనవరి22,ప్రభాతవార్త :** అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నేపథ్యంలో బిజెపి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్, రాజేంద్రనగర్, అత్తాపూర్,మైలర్‌దేవ్‌పల్లి డివిజన్,మున్సిపాలిటీలో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ ప్రజలు 500 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న భవ్య మందిర నిర్మాణం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సాధ్యమైందని పేర్కొన్నారు.దేశ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి రామరాజ్య స్థాపనకు నరేంద్రమోడీ ముందుకు సాగుతున్నారని ప్రతి భారతీయుడు బలపరచాలని కోరారు.ప్రపంచ చరిత్రలో గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం భారత దేశం ప్రజల నా భూతో నా భవిష్యత్ అనే విధంగా నిర్వహించారని అన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం



కబడ్డి ఆడుతున్న విద్యార్థులు

**షాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని షాబాద్ ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ అన్నారు. మాంటిసోరి గ్రూప్స్ యాజమాన్యం క్రీడాపోటీలను సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ఇన్స్పెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడాకారులు గెలుపు, ఓటమిని సహజంగా తీసుకుని లక్ష్యం వైపు పయనించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపాలన్నారు. క్రీడానైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయ కులు రాజేందర్‌గౌడ్, వెంకట్‌యాదవ్, మాంటిసోరి స్కూల్ స్ సీఈవో జార్జ్ థామస్, కరస్పాండెంట్ మహేష్, హెడ్‌ఎం సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పాన్‌డబ్బాలో చోరీ

**షాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** పాన్‌డబ్బలో చోరి జరిగిన సంఘటన షాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు మహ్మద్ సైఫ్ తెలిపిన వివరాల ప్రకారం.... శుక్రవారం రాత్రి ఎప్పటిలాగే పాన్‌డబ్బను మూసి ఇంటికి వెళ్లాను. శనివారం ఉదయం పాన్‌డబ్బ తెరిచి చూడగా అందులో సామాన్లు కనిపించలేదు. అందులో సుమారు రూ.1.5లక్షల సామాన్లు ఉందని దీంతో పాటు రూ.15వేల నగదు కూడా పోయిందని బాధితుడు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై బాల్‌రాజ్ పాన్‌డబ్బ వద్దకు వచ్చి పంచనామా చేశారు.



పంచనామా చేస్తున్న ఎస్సై బాల్‌రాజ్



శ్రీరాముని కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకిస్తున్న భక్తులు



అయోధ్యలోని స్వామి వారి సన్నిధిలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



మీర్ఖాన్‌పేట, దెబ్బడగూడ గ్రామాలలోని దేవాలయాలలో జరిగిన పూజా కార్యక్రమాలలో ;పాల్గొన్న భక్తులు

# అందరికి ఆదర్శం శ్రీరాముడు

## ఘనంగా బాలరాముడి ప్రాణప్రతిష

**కొడంగల్,జనవరి 22ప్రభాతవార్త**

అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంబోత్సవంతో పాటు బలరాముని విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకొని సోమవారం కొడంగల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కన్నుల పండువగా శ్రీరాములోరి కళ్యామహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వ్యాపార దుకాణాలను మూసిన వ్యాపారస్థులు, పట్టణ పురప్రముఖులు,మహిళలు కొడంగల్ పట్టణంలోని శ్రీమహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి వినాయక్ చౌరస్తా,అంబేద్కర్ చౌరస్తా మీదుగా శాంతినగర్‌కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయం వరకు శోభయాత్ర వైభవంగా కొనసాగింది.శోభయాత్రలో మహిళల కోలాటాలు,భజనలు,భక్తిగేయాలతో పాటు శ్రీరాముడు,సీతమ్మ అంజనేయస్వామి వేషాధారణలతో అలరిస్తు రామనామ జపంతో హోరెత్తించారు.అనంతరం అభయాంజనేయస్వామి ఆలయంలో కన్నుల పండువగా రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో అర్చకులు నిర్వహించారు.ఆలయంలో భజనలు,కీర్తనలు నిర్వహించారు.అక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరసేవకులను ఘనంగా సన్మానించారు.ఆలయం అవరణ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అయో ద్యలో జరిగిన కార్యక్రమాన్ని టీవీ ద్వారా వీక్షించా



కాచవాని సింగారంలో రామాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

రు.శ్రీరామ కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,మున్సిపల్ చేర్మేన్ జగదీశ్వ ర్‌రెడ్డిలు హజరై పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ పురప్రముఖులు ,ప్రజాప్రతినిధులు, పట్టణవా సులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### కొడంగల్ మండల పరిధిలో ..

అయోద్యలో శ్రీరామ మందిరం ప్రారంబోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని హస్నాబాద్, అంగడిరైచూర్,ఊడిమేశ్వరం,ఖాజాఅహ్మద్‌పల్లి,అప్పాయిపల్లి,పెద్దనందిగామ,రావుపల్లి,కస్తూర్‌పల్లి,ఇందనూర్,రుద్రారం,పర్సాపూర్ తదితర గ్రామాల్లో ప్రజలు శ్రీరాముని చిత్రపటంతో ఊరేగించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు భజనలు,రామనామస్మరణతో మారుమ్రోగించారు. అనంతరం పలు ఆలయాల్లో శ్రీరాముని కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

### శ్రీరాముని నామస్మరణంతో ..

**బషీరాబాద్ జనవరి22,ప్రభాతవార్త :** అయోధ్యలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా బషీరాబాద్ మండల వ్యాప్తంగా శ్రీరాముని చిత్రపటాలతో శోభాయాత్ర నిర్వహించారు.పురవీదుల గుండా శోభయాత్ర నిర్వహిస్తూ శ్రీరాముని నామస్మరణంతో గ్రామాలు మారుమోగాయి.కాషాయ తోరణాలతో పురావీధులు కలకలలాడాయి.ఆయా గ్రామాలలోని ఆంజనేయ స్వామి దేవాలయం,శ్రీరాముని ఆలయాలలో సోమవారం ఉదయం నుండి గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజ కార్యక్రమాలు అనంతరం గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలు అందించి అన్నదానం చేశారు. శ్రీరాముని శోభాయాత్ర బషీరాబాద్ మండల కేంద్రంతో పాటు,మండల పరిధిలోని మైల్వార్,ఎక్మాయి ,కంసాన్‌పల్లి, దామర్చెడ్,నీళ్లపల్లి రెడ్డి,ఘనపూర్ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు,యువకులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దైవకార్యంన మోక్షదాయకం..

**కందుకూరు, జనవరి 22, ప్రభాతవార్త:** సోమవారం అయోధ్యలో జరిగిన రామ్‌లల్లా (బాలరాముడు) ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని దేవస్తాన ట్రస్ట్ పిలుపుమేరకు



మంబాపూర్‌లో వివిధ వేషాదారణతో చిన్నారులు

కందుకూరు మండలంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ కమిటీలు, ప్రజలు, ప్రజా ప్రతినిదులు, భక్తులు పెద్దఎత్తున దేవాలయాలు చేరుకుని భక్తి పారవష్యంతో పూజా కార్యక్రమాలు, అభిషేకకార్యక్రమాలు నిర్వహించారు. అయా గ్రామాలలో అన్నదానకార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదాలు భక్తులకు అందజేశారు. మీర్ఖాన్‌పేట గ్రామంలో దేవాలయ కమిటీ అద్వర్యంలో పెద్దఎత్తున పూజలు నిర్వహించగా, తిమ్మాపురంలో సర్పంచ్ అద్వర్యంలో, దెబ్బడగడ గ్రామంలో ఎంపిటిసి, సర్పంచ్‌ల

అద్వర్యంలో పెద్దఎత్తున బాలరాముని ప్రతిష్ట సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### రామరాజ్యంలో ప్రజలంతా సుభిక్షం

**పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త:** సమస్త ప్రజలకు శ్రీరాముడే ఆదర్శప్రాయుడని, రామరాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలనిహిందు ఉత్సవ కమిటి సభ్యులు సందీప్, హర్షవర్ధన్‌రెడ్డి, మారుతి, రాజవర్ధన్‌రెడ్డి, శరత్‌తేజారెడ్డి, రెగొండి సాయిమనోజ్, కిష్టప్ప,నాడెపల్లి రాము, గొబ్బురు రాము, కుర్వ వెంకటయ్య,ధన్‌రాజ్ తదితరులు అన్నారు. సోమవారం మండలంలోని పెద్దేముల్, మంబాపూర్ తదితర గ్రామాలలో అయోధ్యరాముడి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని చిన్నా రులు శ్రీరాముని, లక్ష్మణుని, సీతాదేవి, శ్రీ ఆంజనేయుడు తదితర వేషాధారణతో గ్రామంలో శ్రీ రాముడి చిత్ర పటంతో ర్యాలీ నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా తమ్ముళ్ళు, తల్లితండ్రి, సమాజం, పెద్దల పట్ల ఎలా వ్యవహరించాలో రాముడి జీవన చరిత్ర స్పష్టంగా తెలియజెస్తుందని అన్నారు. 14 ఏళ్ళు అరణ్యవాసం చేసిన శ్రీరాముడు అధికారం కోసం ఏనాడు పరితపించలేదని, అంతటి మహోన్నత వ్యక్తి కనుకే శ్రీ రాముడి పాదరక్షలు రాజ్యమేలాయని గుర్తుచేశారు. శ్రీరాముడి అడుగుజాడలలో ప్రతిఒక్కరు నడవవలసిన



పూడూరు మండలం సోమన్‌గుర్తి రామాలయంలో భజనలు చేస్తున్న భక్తులు

అవసరం ఎంతైన ఉందని పిలుపునిచ్చారు.

### శ్రీరాముడు ఉత్తమ పాలకుడు

### వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీతారెడ్డి

**కోట్‌పల్లి,జనవరి 22, ప్రభాతవార్త;** శ్రీరాముడు ఉత్తమ పాలకుడని, గుణవంతుడు ఆదర్శప్రాయుడని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీతారెడ్డి అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ.శ్రీరామ రాజ్యం పాలన ప్రభుత్వాలు అందిచాలన్నారు. హనుమాన్ ఆలయంలో జరిగిన అయోధ్య లో ప్రతిష్టాపన సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి సర్పంచు నక్కల విజయలక్ష్మి, స్థానికులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

### జగమంతా రామమయం....

**మాడ్గుల,జనవరి22,ప్రభాతవార్త:** అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది.దాదాపు 500ఏళ్ల హిందువుల కలను సాకారం చేస్తూ రామజన్మభూమిలో నూతనంగా నిర్మించిన మందిరంలో బాలారాముడు కొలువుదీరాడు.ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి,నర్సంపల్లి తదితర గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలో నేటి నుండి రామరాజ్యం ప్రారంభమవుతుందని అన్నారు.అన్ని అసమానతలు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుతోట నరసింహాగుప్త,దండు శ్రీనివాస్‌గౌడ్,నల్లకాసుల పెద్దయ్యయాదవ్,జగన్‌గుప్త,అంతిరెడ్డి,శంకర్‌గుప్త,మాదవ చారి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### సర్వం శ్రీరామ జపం

**కుల్కచర్ల; జనవరి 22 ;ప్రభాతవార్త;** అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు పార్టీలకు అతీతంగా దేవాలయాలను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని మైలమ్మ చేరువు వీర హనుమాన్ దేవాలయం,శ్రీ ఆంజనేయ దేవాలయంలో మార్వాడి అసోసియేషన్ ఆద్వర్యంలో పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.హిందూ భక్తులు తమ ఇళ్లపై శ్రీరాముని జెండా ఎగురవేసి తమ భక్తిని



కోట్‌పల్లి మండలంలో హనుమాన్ విగ్రహం వద్ద పాల్గోన్న వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీతారెడ్డి

చాటుకున్నారు.వీదుల గుండా శ్రీరామ కటౌట్లు వీది స్తంబాలపై జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుల్కచర్ల,బండవెల్కిచర్ల,ముజాహిద్‌పూర్‌లలో శోభాయాత్ర సంబురాలలో పిల్లలు,యువజన సంఘాలు, నాయకులు పాల్గొని హిందూ సమాజానికి శ్రీరాముని ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా బాజాపా రాష్ట్ర కార్యవర్గ సబ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు మాట్లాడుతూ 500 సంవత్సరాల తర్వాత ప్రదాని మోది ఆద్వర్యంలో శ్రీరామ మం దిరం నిర్మించడం హిందూ సమాజం మరిచిపోలేని కానుక అందించారని మోదీ

కారణజన్ముడని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అద్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్,ఎస్‌సి మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి సంఘెం శ్రీనివాస్,గుడల వెంకటేష్,వార్డు మెంబర్ కాటన్‌పల్లి మహిపాల్,సీనియర్ పాత్రికేయుడు గుండుమల్ల రాజు,చంద్రకాంత్,కరణం శ్రీకాంత్,కడుమూరి రాంరెడ్డి,మాలె చెన్నయ్యగౌడ్, పర్సపురం వెంకట్‌రాములు,పల్లె వెంకట్‌రాములు,పిట్ల బాలయ్య,మాజి వార్డు మెంబర్ పగిడాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

### పూడూరు మండలంలో మార్మోగిన రామనామం

**పూడూరు, జనవరి 22, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లోగల దేవాలయాల్లో సోమవారం శ్రీరామనామ స్మరణతో మార్మోగాయి. అయోధ్య రామాలయంలో (రామ్‌లల్లా) బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని సోమన్‌గుర్తి రామా లయంలో,కడ్మూరు, దేవనోనిగూడ, పెద్దఉమ్మెంతాల్,అంగడి చిట్టంపల్లి,ఎన్కెపల్లి, సిరిగామపల్లి, చెన్‌గోముల్, కంకల్,నిజాంపేట్‌మేడిపల్లి, మంచన్‌పల్లి,పూడూరు,తదితర గ్రామాల్లోని హనుమాన్ మందిరాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు.ఆయా గ్రామాలకు చెందిన భక్తులు ఉదయం తమ ఇళ్లముందు శుద్ధిచేసుకొని,పచ్చని తోరణాలతో అలంకరించారు.హనుమాన్ మందిలాల్లో చందనం పూయించిన అనంతరం భారీఎత్తున బైక్‌ర్యాలీలు



షాబాద్‌లో శోభయాత్రలో పాల్గొన్న గ్రామస్థులు

నిర్వహించారు.ఆది,సోమ వారాల్లో రాత్రింబవళ్లు భజన కార్యక్రమాలు నిర్వహించారు.రాత్రి సమయంలో ఆడపడుచులు తమ ఇళ్లలో దీపాలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు.దీంతో పూడూరు మండలంలోని ఆయా గ్రామాలు శ్రీరామ జయరామ జయజయరామ నామస్మరణతో మార్మోగాయి.ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,కుల,మతాలకు అతీతంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని తమ మ్రొక్కులు తీర్చుకున్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** సమస్త ప్రజలకు శ్రీరాముడే ఆదర్శప్రాయుడని రామాలయం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచారి అన్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం షాబాద్ మండల కేంద్రంతో పాటు 41 గ్రామపంచాయతీలు రామనామస్మరణతో మార్మోగాయి. షాబాద్‌లో రామాలయం నుండి మల్కబావి శ్రీఆంజనేయస్వామి ఆల యం వరకు శోభయాత్ర నిర్వహించారు. దేవాలయంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తల్లి, తండ్రి, తమ్ముళ్లు, సమాజం పెద్దల పట్ల ఎలా వ్యవహరించాలో రాముడి జీవన చరిత్ర స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.ప్రతి ఒక్కరు శ్రీరాముడి జీవనశైలి అలవర్చుకోవాలని, తద్వారా సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. 14ఏళ్ల అరణ్యవాసం చేసిన శ్రీరాముడు అధికారం కోసం ఏనాడు పరితపించలేదని, అంతటి మహోన్నత వ్యక్తి కనుకే శ్రీరాముడి పాదరక్షలు రాజ్యమేలాయన్నారు. ఈకార్యక్ర మంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

### రామనామస్మరణతో పులకించిన భక్తజనం

**ఆమనగల్లు, జనవరి22, ప్రభాతవార్త:** అయోధ్య రామమందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సంధర్భంగా రామనామ స్మరణ మారుమ్రోగింది. మహిళలు, పురుషులు, చిన్నారులు, వృద్దులు వయో భేదం లేకుండా అన్ని గొంతుకలు జైశ్రీరామ్ అంటూ నినదించాయి. బాల



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రాముడి ప్రాణ ప్రతిష్టతను పండగలా జరుపుకుని భక్తజనం పులకించిపోయింది. మండలంలోని పలు గ్రామాలలో బాల రాముడి ప్రాణప్రతిష్ట వేడుకలు జరుపుకున్నాయి. ఆమనగల్లు పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్టను ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. ప్రసారాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకు ముందు హిందూ దళం సేవా సమితి ఆధర్యంలో

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీంతోపాటు ఆలయంలోని శ్రీరాముని సన్నిధిలో ప్రత్యేక యజ్ఞ పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ తల్లోజు లలితమ్మవెంకటయ్య, కౌన్సిలర్ చెక్కాల శోభలక్ష్మణ్, కోట్ల సునీతవెంకటేశ్ దంపతులు యజ్ఞంలో పాల్గొని పూజలు చేశారు. కాగా ప్రాణ ప్రతిష్ట పురష్కరించుకుని హనుమాన్ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే భక్తులు ఆలయానికి తరలివచ్చి మూలవిరాట్ స్వామి వార్లను దర్శించుకున్నారు. అలాగే సాయంత్రం భారీ సౌండ్ సిస్టం మధ్య పట్టణ పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. యువకులు, మహిళలు, పురుషులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై జై శ్రీరామ్ అంటూ నినాదాలతో ఊరేగింపు కొనసాగించారు. కార్యక్రమంలో పాతకోట శ్రీశైలం, శ్రీకాంత్‌సింగ్, ఎర్రవోలు మహేశ్, జెజ్జాయిల ఆనంద్, కండె హరిప్రసాద్, పాపిశెట్టి రాము, దొంతు సత్యనారాయణ, మనోహర్, మాధవాచారి, యాదగిరి, కండె సాయి, మేడిశెట్టి శ్రీధర్, కండె భాస్కర్, మామిడిశెట్టి రవి, మన్న మురళీధర్, కండె సుమన్, రాజు, బావండ్ల శంకర్, విడియాల ఆనంద్, బికుమాండ్ల సుధాకర్, నర్సింహ్మా, తల్లోజు విజయ్‌కృష్ణ తదితరులు ఉన్నారు.

### అయోధ్య శ్రీరాముడి సేవలో అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం,జనవరి 22 ప్రభాతవార్త :** అయోధ్యలో చారిత్రాత్మక ఘట్టంగా జరిగే బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టలో మహేశ్వరం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. అయనకు విశ్వహిందూ పరిషత్ బృందం అద్భుతమైన ఏర్పాట్ల మధ్యలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. స్వామి వారి సన్నిధిలో, శ్రీరాముని వేడుకుంటూ మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిని సుఖసంతోషాలతో అయురారోగ్యాలతో



ఆలయంలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

చల్లగా ఉండాలని శ్రీరాముని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

### బొంరాస్‌పేట్‌లో మారుమ్రోగిన రామనామం

**బొంరాస్‌పేట్,జనవరి 22ప్రభాతవార్త** అయోధ్య రామ మందిరంలో బలరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు ఏర్పుమళ్ళ గ్రామంలో అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పల్లకిసేవలో సీతారాముల విగ్రహాలను డప్పు వాయిద్యాల మద్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు,హోమాలు తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో రామనామ జపంతో మారుమ్రోగాయి.

### అన్నోజిగూడ కాచివాని సింగారం గ్రామాల్లో ..

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా గాయత్రీ దేవి ఆలయం నుండి అయ్యప్ప దేవాలయం వరకు స్వామి ఊరేగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం జరుగగా పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన స్క్రీన్‌పై రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రసాద వితరణ దాతలు రాఘవేంద్ర హోటల్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్స్ చింతల రాజశేఖర్, నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కాచవాని సింగారం గ్రామంలో రామాలయ నిర్మాణానికి ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి పాల్గొని భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బస్వరాజ్



అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అన్నోజిగూడలో స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంకుశాపూర్ గ్రామంలో స్థానిక శ్రీ శివ పంచాయతన స్ఫటిక లింగేశ్వరాలయంలో అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్టాపన పూజలను టీవీ స్క్రీన్‌పై భక్తులు తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, ఆపార్టీ నాయకులు ఏలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కరుణాకర్, బద్దం కృష్ణారెడ్డి, బద్దం నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం అర్చన తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మొయినాబాద్, జనవరి 22 ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ ఏఈ బానోతు హాము తెలిపారు.

మండలంలోని కనకమామిడి సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు తీగలకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 వరకు తోలుకట్ట కెవి ఫీడర్ మెయిన్‌టెనెన్స్, 11కెవి మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. కనకమామిడి, నక్కలపల్లి, ఎత్బార్‌పల్లి, తోల్కట్ట, ఎస్‌వి కాలేజ్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఇందుకు మండల ప్రజలు సహకరించాలని ఏఈ బానోత్ హాము కోరారు.

## మహిళలకు చదువు ఎంతో ముఖ్యం

**మొయినాబాద్, జనవరి 22 ప్రభాతవార్త:** ఆడపిల్లలను చులకనగా చూడకుండా వారిని బాగా చదివించాలని, మహిళలకు చదువు ఎంతో ముఖ్యమని సురంగల్ పాఠశాల ఉపాధ్యాయుడు జహంగీర్ అన్నారు. బేటి బచావో, బేటి పఢావో కార్యక్రమంలో భాగంగా సురంగల్ అంగ న్‌వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు తిమ్మగల లక్ష్మి, గౌండ్ల అరుణ, తదితరులు పాల్గొన్నారు.